మసకబారిన జీవితాల్లో స్వచ్ఛ వెలుగులు

అక్షరజ్ఞానం కల్పించడానికి నియమించిన సాక్షర భారత్ కోఆర్డినేటర్ల జీవితాలు గత టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అంధకారంలోకి వెళ్లిపోయాయి. 2018లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఉన్నఫలంగా వారిని ఉద్యోగాల నుంచి తొలగించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 20 వేలకు పైగా గ్రామీణ కోఆర్డినేటర్లు, 502 మంది మండల కోఆర్డినేటర్లు రోడ్డున పడ్డారు. న్యాయం చేయాలని వారు బతిమాలినా బాబు మనసు కరగలేదు. అయితే 2018 నుంచి నిరాశ, నిస్పృహల్లో ఉండిపోయిన వారి జీవితాల్లో సీఎం జగన్ వెలుగులు నింపారు. ఇటీవలే వారిని స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్లుగా నియమిస్తూ ఉద్యోగాలు కల్పించారు.

- సాక్షర భారత్ కోఆర్డినేటర్ల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్
- గత టీడీపీ ప్రభుత్వం వారిని తొలగించడంతో అంధకారమైన జీవితాలు
- పాదయాత్రలో నాడు వైఎస్ జగన్‌కు సాక్షర భారత్ కోఆర్డినేటర్ల వినతి
- జిల్లావ్యాప్తంగా 62 మందికి స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్లుగా అవకాశం
- మంత్రి రోజాకు, సీఎం జగన్‌కు కృతజ్ఞతలు



మంత్రి ఆర్‌కే రోజాకు కృతజ్ఞతలు తెలుపుతున్న కోఆర్డినేటర్లు (ఫైల్)

నగరి: గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాలు తెలియని వారికి అక్షరాలు నేర్పిస్తూ వృద్ధులను సైతం వారి పేరు వారు రాసుకునేలా తర్ఫీదు ఇస్తూ నిరక్షరాస్యుల జీవితాల్లో వెలుగులు నింపిన వారి జీవితాల్లో 2018లో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయంతో చీకట్లు కమ్ముకున్నాయి. ఉన్నఫలంగా ఉద్యోగం పోవడంతో సాక్షర భారత్ కోఆర్డినేటర్లంతా నిరాశ, నిస్పృహల్లోకి వెళ్లారు. అయితే పాదయాత్రలో నాటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్‌కు వారు తమ గోడు వెల్లబోసుకున్నారు. అధికారంలోకి రాగానే ఉద్యోగ అవకాశం కల్పిస్తానని మాట ఇచ్చారు. ఇటీవలే వారికి ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సాక్షర భారత్ కోఆర్డినేటర్ల జీవితాల్లో మళ్లీ వెలుగులు నింపింది. సాక్షర భారత గ్రామీణ కోఆర్డినేటర్లుగా ఉన్న ఐదువేల మందికి పైగా వలంటీర్లుగా అవకాశాన్ని కల్పించారు. మండల కోఆర్డినేటర్లుగా ఉద్యోగాలు కోల్పోయిన 502 మందికి ఈ నెల 7వ తేదీన స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ-2లో తిరిగి భాగస్వాములను చేస్తూ అవుట్‌సోర్సింగ్ ద్వారా మండల రిసోర్స్ కోఆర్డినేటర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఉపాధిహామీ కూలీలుగా, కిరాణా కొట్లు నడుపుకుంటూ, తాత్కాలిక ఉద్యోగాలు చేసుకుంటున్న వారి జీవితాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆనందం నింపారు. ప్రభుత్వ నిర్ణయంతో జిల్లావ్యాప్తంగా 62 మంది నియోజకవర్గస్థాయిలో ఐదుగురు వారికి కేటాయించిన ప్రాంతాల్లో బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగాల కోసం ప్రార్థించని భగవంతుడు లేదని మా కష్టాలు తీర్చిన ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని చెబుతున్నారు.

సీఎం జగన్‌కు, మంత్రి రోజాకు కృతజ్ఞతలు..

స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ-2లో ఉద్యోగాలు పొందిన సాక్షర భారత్ కోఆర్డినేటర్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజాను ఆమె నివాసంలో కలిసి ప్రభుత్వం తరఫున ఆమెను దుశ్శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్‌ను కలిసి తమ ఆనందాన్ని పంచుకోవాలని ఉందని చెబుతున్నారు.

ఆయన మేలు మరువను..



ఎనిమిదేళ్లపాటు చేసిన ఉద్యోగం గత టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉన్నఫలంగా ఊడిపోయింది. నిరసనలు చేపట్టినా, నిరాహార దీక్షలు చేసినా అప్పటి ప్రభుత్వం అణువంతైనా కనికరించలేదు. 2018లో ప్రజాసంకల్ప యాత్రలో జగనన్నకు మా సమస్యను వివరించాం. అధికారంలోకి వస్తే తప్పక న్యాయం చేస్తానన్నారు. ఇచ్చిన మాటపై నిలబడి నేడు స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ-2లో కోఆర్డినేటర్‌గా అవకాశం కల్పించారు. ఆయన మేలును జీవితాంతం మరువను.

- ధనసింగ్, మండల కోఆర్డినేటర్, నగరి

ఇచ్చిన హామీ నెరవేర్చారు..



హామీ ఇస్తే తప్పక నెరవేరుస్తారని ముఖ్యమంత్రి జగన్ నిరూపించారు. మా గోడు ఆయనకు 2018లో పాదయాత్ర సమయంలో విన్నవించుకున్నాం. నేడు మా సమస్యను పరిష్కరిస్తూ మాకు ఒక దారి చూపారు. గతంలో సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్‌గా ఉన్న నేను అందులోంచి తొలగించేయడంతో ఉపాధి హామీ పనులకు వెళ్తున్నా. సీఎం జగనన్న చలువతో మళ్లీ స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్‌గా ఉద్యోగం వచ్చింది.

- గోపి, మండల కోఆర్డినేటర్, పుత్తూరు

నాలుగేళ్ల నిరీక్షణకు తెరపడింది



ముఖ్యమంత్రి జగనన్న తీసుకున్న నిర్ణయంతో నాలుగేళ్ల కష్టానికి తెరపడింది. 2018లో గత ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలగించడంతో భవిష్యత్తుపై భయంపుట్టేలా చేసింది. ఉపాధి హామీలో 100 రోజుల పనికి చేరాను. పోయిన ఉద్యోగం మళ్లీ వస్తుందన్న నమ్మకంతో నాలుగేళ్లు నిరీక్షించా. ఆ నిరీక్షణకు నేడు తెరపడింది. నా ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటా.

- నాగరాజు, మండల కోఆర్డినేటర్, విజయపురం

ఆనందం మాటల్లో చెప్పలేనిది..



నాలుగేళ్ల పాటు నిరీక్షిస్తున్న ఉద్యోగం వస్తోందన్న ఆనందం మాటల్లో చెప్పలేనిది. అందరికీ న్యాయం చేసే సీఎం మన కున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రభుత్వం తరపు ఉద్యోగిని అంటూ హుందాగా పనిచేసిన నేను ఏం చేయాలో తెలియక కుటుంబ నిర్వహణ కోసం ఉపాధి హామీ కూలీగా వందరోజుల పనికి వెళ్లాను. చేజారిన ఉద్యోగం మళ్లీ సీఎం జగనన్న పుణ్యమా అని మళ్లీ వచ్చింది. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ-2లో చేరాను. ఈ ఆనందం మాటల్లో చెప్పలేనిది.

- గీత, మండల కోఆర్డినేటర్, వడమాలపేట

మా జీవితాల్లో వెలుగు నింపారు..



ఎనిమిదేళ్ల పాటు చేస్తున్న ఉద్యోగం ఇక లేదంటే ఆ బాధ వర్ణనాతీతం. ఇలాంటి పరిస్థితి మాకు 2018లో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎదురైంది. నిరసనలు, నిరాహార దీక్షలు చేసినా మమ్మల్ని పట్టించుకోలేదు. దీంతో కిరాణాకొట్టు నడుపుకుంటూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానం జగనన్న నెరవేర్చారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు మాకు ఉద్యోగాలు ఇప్పించి మా జీవితాల్లో వెలుగులు నింపారు. ఆయన మేలు ఎప్పటికీ మరువను.

- అరుణాచలం, మండల కోఆర్డినేటర్, నింద్ర

జగన్నాథరెడ్డి మరణం పార్టీకి తీరని లోటు


జగన్నాథరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

శ్రీరంగరాజపురం : మండలంలోని 49 కొత్తపల్లిమిట్ట వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎస్.జగన్నాథరెడ్డి (82) అనారోగ్యంతో ఆదివారం మరణించారు. సమాచారం అందుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఎస్.జగన్నాథరెడ్డి మృతదేహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ జగన్నాథరెడ్డి వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి క్రియాశీలకంగా పని చేసి విశేష సేవలు అందించారని, నేటి రాజకీయ యువకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, అన్ని విధాలుగా పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు నాయకులు జెడ్పీటీసీ సభ్యులు రమణప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ డిల్లయ్య, సూరిరెడ్డి, కోటిరెడ్డి బాబు, విజయబాబు, సునీల్, జనార్దన్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

చల్లగా చూడమ్మ..గంగమ్మ..!


రామ్‌ప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న గ్రామపెద్దలు


జాతర పూజలు నిర్వహిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు రూరల్: అందరినీ చల్లగా చూడమ్మ గంగమ్మ.. అని గంగమ్మను ప్రార్థించినట్లు వైఎస్సార్ సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వడమాలపేట మండలం తట్నేరి గ్రామంలో జరిగిన గంగ జాతరలో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌ప్రసాద్‌రెడ్డికి గ్రామపెద్దలు ఘనస్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో సురేష్‌రాజు, మునిబాబు, నందయ్య, శేఖర్, సుధీర్‌రెడ్డి, కిరణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పాలసముద్రం : మండలకేంద్రంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చిందని జెడ్పీటీసీ సభ్యుడు అన్నళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్ తెలిపారు. ఆదివారం పాలసముద్రం ఉన్నత పాఠశాల ఆవరణలో వైట్ ఫీల్డ్ బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు ఉచిత మెగా వైద్యశిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో క్యాన్సర్, గుండె, నరాల బలహీనత, కిడ్నీ, గొంతు, ముక్కు, చెవి, చిన్నపిల్లలు, మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య పరీక్షలు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం 300 మందికి పలు రకాల వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం చైర్మన్ పోలయ్య, సర్పంచ్ గాలి మహేష్‌బాబు, నరసింహరాజు, పుత్తూరు కేశవరెడ్డి, సుబ్రమణ్యరెడ్డి, సుందరరాజు, గురుప్రసాద్, వరదరాజు, చంద్రశేఖర్ రాజు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ బాత్‌రూంలో మృతదేహం !


బాత్‌రూమ్ తలుపులు బద్దలు కొట్టిస్తున్న పోలీసులు


బాత్‌రూమ్‌లో గుర్తు తెలియని మృతదేహం

పుత్తూరు రూరల్: పుత్తూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న బాత్‌రూమ్‌లో గుర్తు తెలియని మృతదేహాన్ని ఆదివారం సాయంత్రం పోలీసులు గుర్తించారు. సీఐ లక్ష్మీనారాయణ కథనం మేరకు.. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న బాత్‌రూమ్‌ను పోలీస్ సిబ్బందితో పాటు సందర్శకులు, పక్కనే ఉన్న కూరగాయల మార్కెట్ వ్యాపారులు సైతం వినియోగిస్తుంటారు. ఈనెల 21వ తేదీ సీఎం బందోబస్తుకు స్టేషన్ సిబ్బంది దాదాపు అందరూ వెళ్లారు. అదే రోజు గుర్తు తెలియని ఓ వ్యక్తి బాత్‌రూమ్‌లోకి కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాడు. ఆ సమయంలో హార్ట్ ఎటాక్ రావడంతో కిందపడి మృతి చెందినట్లు ఉంది. అయితే లోపల గడియ పెట్టి ఉండడంతో బాత్‌రూమ్ వద్దకు ఎవరు వెళ్లినా లోపల ఎవరో ఉన్నారని వెనక్కు వెళ్లారు. రెండు రోజులు కావడంతో బాత్‌రూమ్ నుంచి దుర్వాసన వస్తుండడంతో ఆదివారం సాయంత్రం బాత్‌రూమ్ తలుపులను పోలీసులు తెరచి చూడగా మృతదేహం ఉంది. తహసీల్దార్ పరమేశ్వరస్వామి సంఘటనా స్థలానికి వచ్చి పంచనామా నిర్వహించారు. మృతుడి వయస్సు సుమారు 35 ఏళ్లు ఉండవచ్చు. చనిపోయిన వ్యక్తి ఒంటిపై వక్క కలర్ ప్యాంటు, పచ్చ తెలుపు రంగు టీషర్ట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చాం
- ఏ గడపకు వెళ్లినా మహిళలు ఆనందంగా ఉన్నారు
- జోరు వర్షంలో గడప గడపకు మన ప్రభుత్వం..
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి


సంక్షేమ పథకాలను మహిళలకు వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

గంగాధరనెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల పక్షపాతిగా నిలుస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. ఆదివారం జీడీ నెల్లూరు మండలం వేల్కూరు సచివాలయం పరిధిలోని పీబీ అగ్రహారం, వేల్కూరు మిట్టదళితవాడ, ఇందిరా నగర్ కాలనీల్లో ఎంపీపీ అనిత, సర్పంచ్ లలిత ఆధ్వర్యంలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డితో కలసి ప్రారంభించారు. అనంతరం జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాలను ప్రజలకు అందిస్తూ పేదవారు ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని గుర్తు చేశారు. ప్రభుత్వ అధికారులు గ్రామస్థాయిలో సేవలు అందించేలా సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్‌క్లినిక్‌లు వంటి బృహత్తర కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కూడా సీఎం జగనన్నదేనని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడమే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలను ఇంటి ముంగిటకే తీసుకొచ్చి గాంధీజీ కన్న కలలను నెరవేరుస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీదేనని గుర్తు చేశారు.

అంగన్‌వాడీ భవనం ఏర్పాటు చేయండి..

పీబీ అగ్రహారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో 45 మంది విద్యార్థులు ఉన్నారని, అంగన్‌వాడీ భవనం ఏర్పాటు చేయాలని మంత్రి నారాయణస్వామికి గ్రామస్తులు విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్‌లో సమస్యను వివరించారు. అంగన్‌వాడీ భవన నిర్మాణానికి చొరవ చూపారు. దీంతో డిప్యూటీ సీఎంకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని మంత్రికి వివరించడంతో డ్రైనేజీ ఏర్పాటుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేసి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గంగాధరనెల్లూరు మండలంలో నాయకులు, కార్యకర్తలు దిగ్విజయంగా పూర్తి చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.


వర్షంలోనూ ప్రజల వద్దకు వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

ఇదే ఊపులో రానున్న 2024 ఎన్నికల్లో మన నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా నారాయణస్వామిని అత్యధిక మెజారిటీతో గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పూర్ణ చంద్రారెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు వేల్కూరు బాబురెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీప్రియ, ఎంపీటీసీ రంజని, రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనింగ్ డైరెక్టర్ గుణశేఖర్‌రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ చిన్నమరెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, మాజీ సర్పంచ్ కుట్టి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పలువురు పాల్గొన్నారు.

భరద్వాజ తీర్థంలో పూజలు చేసుకోవచ్చు

శ్రీకాళహస్తి: భరద్వాజతీర్థంలో కులదేవతలకు పూజలు చేసుకోవచ్చని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆదివారం కొందరు స్థానిక భక్తులు భరద్వాజ తీర్థంలో కులదేవతలకు పూజలు చేసుకోవడానికి రాగా అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. ఈ విషయాన్ని హిందూ ధార్మిక మండలి సభ్యుడు గరికపాటి రమేష్‌బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అంజూరు తారక శ్రీనివాసులు అక్కడ విధుల్లో ఉన్నవారిని స్థానిక భక్తులపై ఎలాంటి ఆంక్షలు విధించవద్దని ఆదేశించారు. స్థానికులు తరతరాలుగా భరద్వాజతీర్థంలో కులదేవతలకు పూజలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పుట్టువెంట్రుకలు, శుభకార్యాలకు అక్కడికి వచ్చి పూజలు చేసుకుంటారన్నారు. అలాంటి వారికి పూజలు చేసుకునేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అయితే కొంతమంది భక్తులు జంతుబలులకు అనుమతి కోరుతున్నారని.. దేవదాయ కమిషనర్‌కు లేఖ రాసి అనుమతి వచ్చిన తరువాత పరిశీలిస్తామన్నారు. భరద్వాజ తీర్థంలో కులదేవతలకు పూజలు చేసుకునేందుకు వస్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని అక్కడ విధులు నిర్వహించేవారిని ఆదేశించారు. ఎవరైనా ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పూడికతీత పనులు చేపట్టండి


పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న 9బి తెలుగుగంగ బ్రాంచ్ కాలువ

వరదయ్యపాళెం: మండలంలోని చిన్న పాండూరు, యానాదివెట్టు గ్రామాల మీదుగా సూళ్లూరుపేటలోని మాంబట్టు కెనాల్ వరకు వెళ్లే తెలుగుగంగ 9బి బ్రాంచ్ ఉపకాలువలో పూడికతీత పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ కాలువ నుంచి మండల పరిధిలో 15 గ్రామాలకు చెందిన సాగునీటి చెరువులకు గంగనీరు వెళ్లాల్సి ఉంది. 2005లో ఏర్పాటైన ఉపకాలువలో ఇప్పటి వరకు పూడికతీత పనులు చేపట్టలేదు. దీంతో కాలువ పొడవునా పిచ్చి మొక్కలు, గడ్డి ఏపుగా పెరగడంతో కాలువలో నీరు సాఫీగా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీని కారణంగా చెరువులకు నీరు మళ్లింపు ఇబ్బందికరంగా ఉందని రైతులు వాపోతున్నారు. రైతుల అవసరాలకు ఎంతగానో ఉపయోగపడాల్సిన ఉపకాలువ గురించి తెలుగుగంగ అధికారులు చొరవ చూపి పూడికతీత పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

క్లుప్తంగా

అయ్యప్ప ఆలయంలో ఉత్తరానక్షత్ర పూజలు


సహపంక్తి భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

నగరి : పట్టణ పరిధిలోని బైపాస్ కూడలిలోని ధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రమైన ఉత్తరానక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలు చేసి, అర్చనలు చేయగా మధ్యాహ్నం అయ్యప్ప భజనలు, పూజలు చేశారు. భక్తులకు ఆలయంలో సహపంక్తి భోజనం పెట్టారు. ఈ పూజలకు శ్యామల, సుబ్రమణ్యం, ప్రతిమ, వసంతమ్మ, తిరుమల ఉభయదారులుగా వ్యవహరించారు.

దేశమ్మ ఆలయంలో భక్తుల సందడి


దర్శనానికి బారులు తీరిన భక్తులు

నగరి : నేత్రదేవత దేశమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. అమ్మవారికి ఆడి నెల పూజలు ప్రత్యేకం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు ఆలయం వద్ద పొంగళ్లు పెట్టి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బాలాలయంలో ఉంచిన అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి తీర్థాన్ని కళ్లలో చల్లుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వేణుబాబు, ఈఓ మునికృష్ణయ్య, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దివ్యాంగులకు అన్నదానం


అన్నదానం చేస్తున్న దాత మధు

నగరి : పట్టణ పరిధిలోని శిరీడ్స్ దివ్యాంగుల పాఠశాలలో ఓజీ కుప్పం గ్రామానికి చెందిన మధు అనే దాత అన్నదానం చేశారు. ఆదివారం పాఠశాలకు వెళ్లిన ఆయన విద్యార్థులకు బిస్కట్లు, పండ్లు ఇవ్వడంతో పాటు అందరికీ మధ్యాహ్న భోజనం అందించారు. తన తల్లి పూలమ్మ జ్ఞాపకార్థం అన్నదానం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హేమసుందర్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం


డాక్టరేట్ అందుకుంటున్న హేమసుందర్‌రెడ్డి

వెదురుకుప్పం: మండలంలోని గంటావారిపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి(ఎంపీపీ నాగరాణి భర్త)కు డాక్టరేట్ పురస్కారం దక్కింది. పారిశ్రామిక రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనతో పాటు సమాజ శ్రేయస్సు కోసం అనేక రకాల సేవలు అందిస్తున్న నేపథ్యంలో శ్రీవిశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారు గుర్తించి ఆయనకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఆదివారం విశాఖపట్నంలో జరిగిన ఓ సదస్సులో టీటీడీ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితుల చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నట్లు అవార్డు గ్రహీత హేమసుందర్‌రెడ్డి తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టరేట్ ప్రదానం చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ పురస్కారంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

శ్రీకాళహస్తి: మండలంలోని రామాపురం, రామలింగాపురం, భైరవ ఎస్టీకాలనీల్లోని పేద విద్యార్థులకు యువనేస్తం అసోసియేషన్ దుస్తులు, విద్యాసామగ్రి అందజేసింది. సంస్థ అధ్యక్షుడు మునిశేఖర్ మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధి కోసం పని చేయడమే యువనేస్తం అసోసియేషన్ లక్ష్యమన్నారు. గిరిజన పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అందు కోసమే తమ వంతు సాయంగా సాయంత్రం పూట బడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ మండల కోఆర్డినేటర్ నాగమణి, వలంటీర్లు వెంకటేష్, హేమలత పాల్గొన్నారు.

మనో వికాసమే ప్రగతికి సోపానం


పుస్తకాలను అందజేస్తున్న దొరైరాజ్

శ్రీకాళహస్తి: మనోవికాసమే ప్రగతికి సోపానమని ప్రముఖ మనోవికాస నిపుణుడు దొరైరాజ్ అన్నారు. పట్టణంలోని తెలుగు గంగకాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఆదివారం యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మనోవికాసంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా దొరైరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. లక్ష్య సాధనతో ముందుకు వెళితే విజయం సొంతమవుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు దొరైరాజ్ రచించిన శిఖరాగ్ర స్థాయికి చేరుకోవాలనుందా అనే పుస్తకాలు, చెప్పులను పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు హేమకుమార్ ,ప్రిన్సిపల్ లలితమ్మ, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

శ్రీకాళహస్తి: పట్టణంలోని నగరవీధిలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు ఆదివారం ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వైమానికదళ ఎయిర్ కమాండర్ శెట్టిపల్లి శ్రీనివాస్ హాజరై సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 139 నెలలుగా పట్టణంలోని పేదలకు, ప్రత్యేక ప్రతిభావంతులకు సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.


Anbu
నాయకుడా
జన్మదిన
శుభాకాంక్షలు
RAJESHKUMAR REDDY
Deputy MAYOR
CHITTOOR
Murali Reddy
HAPPY BIRTHDAY TO
VNR
శ్రీ యం.సి.విజయానంద రెడ్డి గారు
A.P.S.R.T.C వైస్ - చైర్మన్



జన్మదిన
శుభాకాంక్షలు
జగనన్న అడుగుజాడల్లో నడుస్తూ...
రాజకీయ రంగంలో తనవంతు
సహాయం అందిస్తూ...
పేదలపాలిట పెన్నిధి, బడుగు బలహీన
వర్గాల ఆశాజ్యోతి,
ప్రజా సేవకే తన జీవితం అంకితం చేసి,
అందరి మన్ననలు పొందుతున్న
మా శ్రేయోభిలాషి
శ్రీ ఎం.సి.విజయానందరెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మీరు రాజకీయ రంగంలో మహోన్నత స్థాయికి
చేరుకోవలని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి
ఆ కలియుగ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు
ఉండాలని మనసారా కోరుకుంటూ...
HAPPY BIRTHDAY
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి గారు
రాష్ట్ర వైస్ ఛైర్మన్, డైరెక్టర్ APSRTC (క్యాబినేట్ హోదా)
జిల్లా వై.ఎస్.ఆర్.సీ.పీ. ప్రధాన కార్యదర్శి, చిత్తూరు
ఇరువారం పి.డేవిడ్
మాజీ కార్పొరేటర్
మాపాక్షి మోహన్
మాజీ ఎ.ఎం.సి. ఛైర్మన్
మధుబాబు
12వ డివిజన్ కార్పొరేటర్



జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి గారు
రాష్ట్ర వైస్ చైర్మన్, డైరెక్టర్ APSRTC (క్యాబినేట్ హోదా)
జిల్లా వై.యస్.ఆర్.సీ.పీ. ప్రధాన కార్యదర్శి, చిత్తూరు
జగనన్న ఆశయా సాధనే లక్ష్యంగా చిన్న వయస్సు నుంచి నాయకత్వ లక్షణాలు
అలవరుచుకుని తన అభిమానులను, మిత్రులను కష్టాల్లో ఆదుకుంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ అనునిత్యం
అందరికి అందుబాటులో ఉంటూ... నిరాడంబరత, అప్యాయతలకు మారుపేరుగా వుంటూ..
అందరి అభిమానాలు చూరగొంటున్న మా అందరి ఆత్మీయ బంధువు, మా అన్నగారు
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
బి.పద్మనాభం
బి.డి.భాస్కర్
14వ వార్డు కౌన్సిలర్, నగరి మున్సిపాలిటీ,
చిత్తూరు జిల్లా
జి.రాజేష్ రెడ్డి
వై.యస్.ఆర్.సీ.పీ.
చిత్తూరు టౌన్ యూత్ ప్రెసిడెంట్

శ్రీవారి సేవలో ప్రముఖులు



తిరుమల: శ్రీవారిని ఆదివారం ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే నవాజ్ బాష, సినీ రచయిత విజయేంద్రప్రసాద్, బేబీ సినిమా చిత్ర పరిశ్రమ యూనిట్, హీరో ఆనంద్ దేవరకొండ దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ, ప్రసాదాలతో సత్కరించారు.

సిరులు కురిపిస్తున్న డ్రాగన్ ఫ్రూట్





ఐరాల: ఆరోగ్య ప్రదాయినిగా పేరుగాంచిన డ్రాగన్ ఫ్రూట్ రైతులకు సిరులు కురిపిస్తోంది. ఐరాల మండలం రెడ్డివారిపల్లెకు చెందిన రాజారెడ్డి ఎకరా పొలంలో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేశారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తూ నాణ్యమైన దిగుబడులు సాధిస్తూ మంచి లాభాలు అర్జిస్తున్నారు. కడపలో ఒక్కో మొక్క రూ.100కు కొనుగోలు చేసి సాగుకు శ్రీకారం చుట్టారు. రెండేళ్ల క్రితం డ్రాగన్ ఫ్రూట్ రెడ్ రకం 2వేల మొక్కలను తెప్పించి నాటారు. చెట్ల మధ్య 8 అడుగులు, సాళ్ల మధ్యలో 10 అడుగుల దూరంలో సిమెంట్ స్తంభాలు నాటి స్తంభానికి నాలుగు మొక్కలు నాటారు. స్తంభం పైభాగంలో మొక్కలకు ఆలంబనగా పాత టైరును అమర్చారు. మొత్తం మీద పంటకు మొదటి సంవత్సరం మొక్కల ఖర్చు, సిమెంట్ స్తంభాలు, టైర్లతోపాటు ఎకరాకు రూ.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు.

డ్రిప్ ద్వారా పది రోజులకోసారి నీటి తడులు అందిస్తున్నారు. ఎకరాకు మొదటి ఏడాది 3 నుంచి 5 టన్నుల వరకు డ్రాగన్ పంట దిగుబడి వస్తుంది. రెండవ సంవత్సరం 5 నుంచి 9 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. తద్వారా మొదటి సంవత్సరం రూ.5.5లక్షల నుంచి రూ.9 లక్షల వరకు ఆదాయం వస్తుంది. అదే రెండో సంవత్సరం నుంచి రూ.9 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు ఆదాయం వస్తుందని ఆ రైతు చెబుతున్నారు.

మార్కెట్‌లో మంచి గిరాకీ



ప్రస్తుతం డ్రాగన్ ఫ్రూట్‌కు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. కరోనా సమయంలో వ్యాధినిరోధక శక్తి పెంపొందాలంటే డ్రాగన్ ఫ్రూట్ తినమని చెప్పడంతో ప్రజల అందరూ ఈ పండు తినేందుకు ఆసక్తి పెంచుకున్నారు. ప్రస్తుతం మా వద్దకే వచ్చి వినియోగ దారులు కిలో రూ.180 వరకు ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు.

– రాజారెడ్డి, రైతు, రెడ్డివారిపల్లె, ఐరాల

చైర్మన్ పదవి మాకు ఇప్పించండి



మంత్రికి విన్నవిస్తున్న ఉభయదారులు

కాణిపాకం(యాదమరి): కాణిపాక ఆలయ చైర్మన్ పదవి మాకు ఇప్పించండి అని ఐరాల మండలం చినకాంపల్లెకు చెందిన ఉభయదారులు చిన్నారెడ్డి ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు ఉదయం మంత్రిని తిరుపతిలోని ఆయన నివాసంలో కాణిపాక ఆలయ ఉభయదారులు, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్ రెడ్డి తదితరులు వెళ్లి విన్నవించారు. దీనిపై మంత్రి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారని చెప్పారు.

నేడు పాలేరులో జగనన్న సురక్ష

బంగారుపాళెం: మండలంలోని పాలేరు గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వంచనున్నట్లు ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయం ఆవరణలో ఉదయం 10.30 గంటలకు గ్రామ సభ ప్రారంభం అవుతుందన్నారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలకు అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు.

టిడ్కో గృహాలకు ఉచిత మీటర్లు

చిత్తూరు కార్పొరేషన్: పూనేపల్లె టిడ్కో అపార్ట్‌మెంట్‌దారులకు ఉచితంగా విద్యుత్ మీటర్ల ఇవ్వనున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ పద్మనాభపిళ్లై తెలిపారు. లబ్ధిదారులు సంబంధిత ధ్రువపత్రాలతో విద్యుత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కిలోవాట్‌కు రూ.200 చొప్పున సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని, కనీసం 2 కిలోవాట్ల సామర్థ్యంతో విద్యుత్ మీటర్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. పూనేపల్లెలో నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ పనులు దాదాపు పూర్తవుతున్నాయని వివరించారు.

త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

బంగారుపాళెం: మండలంలోని బోడబండ్ల గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలపై ఆ కమిటీ–2 సభ్యులు ప్రచారం చేశారు. కమిటీ అధ్యక్షుడు ధనంజయ మాట్లాడుతూ, సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని భగవద్గీత యొక్క సారాంశమన్నారు. సమాజంలో కులమతాలను రూపుమాపి, ప్రజల మధ్య నెలకొన్న అసమానతలను తొలగించడానికి భగవద్గీత పఠనం చేయాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలతో అందుబాటులో ఉండాలి

గుడిపాల: బీఎల్‌ఓలతో వైఎస్సార్ సీపీ బూత్ ఏజెంట్లు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. శ్రీరంగంపల్లెలో ఆయన మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఎల్‌ఓలకు బూత్ ఏజెంట్లు అందుబాటులో ఉండాలన్నారు. ఓటర్లను క్షుణ్ణంగా పరిశీలించి దొంగ ఓట్లు ఉన్నట్లయితే వాటిపై నిఘా ఉంచి తొలగించాలని కోరారు. ఆయనతో పాటు ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జనార్ధన్, వైఎస్సార్‌సీపీ నాయకులు రజినీకాంత్, శేఖర్, శిలంబరసన్, కారిమేఘన్, సుధాకర్‌నాయుడు, అన్బు, దావిద్, ఆనంద్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు



పుష్ప (ఫైల్)

ఏర్పేడు: మండలంలోని మడిబాకలో మహిళ అదృశ్యంపై ఆదివారం ఫిర్యాదు అందినట్లు సీఐ శ్రీహరి తెలిపారు. సీఐ వివరాల మేరకు.. తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా ఆర్కాడ్‌కు చెందిన పుష్ప(20) ఏర్పేడు మండలం మడిబాక గ్రామంలో తన పెద్దమ్మ మనీలమ్మ ఇంట్లో వారం రోజులుగా ఉంటోంది. ఈ క్రమంలో శనివారం రాత్రి అదృశ్యమైంది. చట్టుపక్కల, బంధువుల ఇళ్ల వద్ద వెతికినా కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఎరుపు రంగు కలిగి 5 అడుగులు ఎత్తు, స్కై బ్లూ కలర్ పంజాబీ డ్రస్, బ్లాక్ ప్యాంట్ వేసుకున్నట్లు చెప్పారు. ఆచూకీ తెలిసిన వారు 9440900729 నంబరుకు సమాచారం అందించాలని సీఐ కోరారు.


గ్రామాల్లో ముమ్మరంగా ఓటర్ల సవరణ

ఏర్పేడు: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఓటర్ల సవరణ సర్వే ముమ్మరంగా జరిగింది. మండల రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ శివప్రసాద్ ఆదేశాల మేరకు బీఎల్‌ఓలు ఆదివారం సైతం విధులు నిర్వహించారు. ఓటర్ల నమోదు ప్రక్రియతో పాటు వివాహం చేసుకుని వెళ్లిన మహిళలు, మృతి చెందిన ఓటర్ల పేర్లను తొలగించారు. జూలై 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు సర్వే జరుగనుంది.

పకడ్బందీగా ఓటర్ల సర్వే

పిచ్చాటూరు: మండలంలో ఓటర్ల సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మధుసూదన్ రావు తెలిపారు. ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి ఆగస్టు 20వ తేదీ వరకు సర్వే నిర్వహిస్తామన్నారు. బీఎల్‌ఓలు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి 18 ఏళ్లు నిండిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. అలాగే మరణించిన, గ్రామం వదిలి శాశ్వతంగా వెళ్లిపోయిన వారి ఓట్లు తొలగింపుతో పాటు ఓటర్ల జాబితాలో సవరణలు చేపడతారన్నారు.


జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి గారు
రాష్ట్ర వైస్ చైర్మన్, డైరెక్టర్ APSRTC (క్యాబినేట్ హోదా)
జిల్లా వై.ఎస్.ఆర్.సీ.పీ. ప్రధాన కార్యదర్శి, చిత్తూరు
మంచి మనిషి, స్నేహశీలి,
బడుగు బలహీన వర్గాల
ఆశాజ్యోతి,
మాకు అత్యంత ఆప్తులు
శ్రీ ఎం.సి.విజయానందరెడ్డి గారికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు.
కట్టమంచి ధీరజ్‌రెడ్డి
Director, APEWIDC


జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి మొగసాల రెడ్డెమ్మ
DCCB చైర్‌పర్సన్, చిత్తూరు జిల్లా
మంచి వ్యక్తి,
మాకు అత్యంత ఆప్తులు
మా శ్రేయోభిలాషి,
అందరి మంచి కోరే
మనసున్న మహారాజు
శ్రీ ఎం.సి.విజయానందరెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి
రాష్ట్ర వైస్ చైర్మన్, డైరెక్టర్ APSRTC
జిల్లా వై.యస్.ఆర్.సీ.పీ. ప్రధాన కార్యదర్శి, చిత్తూరు
చందు రెడ్డి
కో-ఆప్షన్ మెంబర్, చిత్తూరు
మున్సిపల్ కార్పోరేషన్
చక్రి
ఎన్.బాలసుబ్రమణ్యం
PACS ప్రెసిడెంట్,
ఎస్.ఆర్.పురం,
DCCB డైరెక్టర్, చిత్తూరు


HAPPY BIRTHDAY
LEADER
జన్మదిన
శుభాకాంక్షలు
మా ఆత్మీయులు, శ్రేయోభిలాషి,
మంచి మనిషి స్నేహశీలి, ప్రజల మనిషి మా అన్న
శ్రీ ఎం.సి.విజయానందరెడ్డి గారికి
మా హృదయపూర్వ జన్మదిన శుభాకాంక్షలు.
వీరు ఇలాంటి జన్మదినోత్సవాలు
మరిన్ని జరుపుకోవాలని ఆ కలియుగ దైవం
శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు
మీపై ఎల్లవేళలా ఉండాలని
మరెన్నో ఉన్నత పదవులు
పొందాలని కోరుకుంటూ...
LEADER
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి
రాష్ట్ర వైస్ చైర్మన్, డైరెక్టర్ APSRTC
క్యాబినేట్ హోదా
జిల్లా వై.యస్.ఆర్.సీ.పీ.
ప్రధాన కార్యదర్శి, చిత్తూరు
రాజేష్ కుమార్ రెడ్డి,
డిప్యూటీ మేయర్
చిత్తూరు మున్సిపల్ కార్పోరేషన్
LEADER

క్లుప్తంగా

నవోదయ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

తిరుపతి ఎడ్యుకేషన్: నవోదయ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఆ పాఠశాలలో ఆదివారం నవోదయ పాఠశాలలో అడ్మిషన్లు, ప్రవేశ పరీక్ష విధానంప అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూళ్లు నాణ్యమైన విద్య, గుణనిర్మాణం, వ్యక్తిత్వ సుసంపన్నతకు బెంచ్ మార్క్ అని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయని తెలిపారు. సైనిక్ స్కూల్స్ మన దేశంలోని అత్యుత్తమ సైనిక అధికారులుగా తీర్చిదిద్దడంతో పాటు సివిల్ సర్వీసెస్, మెడిసిన్, ఇంజినీరింగ్, మర్చంట్ నేవీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ తదితర రంగాల్లో గణనీయమైన విజయాన్ని సాధించేలా తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. 33 ఏళ్లుగా తమ విద్యాసంస్థలో చదివిన ఎందరో విద్యార్థులు సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్లో సీట్లు సాధించి ప్రయోజకులయ్యారని తెలిపారు. 2023 సైనిక్, నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు, జాతీయ, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించి పూర్తి సమాచారానికి 93999 76999, 86888 88802లో సంప్రదించాలని తెలిపారు.

కీళ్ల మార్పిడి రోగులకు క్రీడా పోటీలు

తిరుపతి తుడా: కీళ్ల మార్పిడి చేసుకున్న రోగులు పరుగులు పెట్టారు. ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రికి చెందిన మోకాళ్లు కీళ్ల మార్పిడి వైద్యులు డాక్టర్ సునంద కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కీళ్ల మార్పిడి చేసుకున్న రోగులకు ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో 1200 మంది రోగులకు మోకాలు కీళ్ల మార్పిడి చేశామన్నారు. విజయవంతం కావడంతో వారికి పోటీలు నిర్వహించామన్నారు. 30 శాతం మంది ప్రజలు మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని, ఇందులో 60 ఏళ్ల పైబడిన వారే ఎక్కువ మంది ఉన్నారన్నారు. కీళ్ల మార్పిడి వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అందరితో సమానంగా పనులు చేసుకోవచ్చని నిరూపించేందుకు పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎమ్మెస్ సుబ్రహ్మణియన్, ఏవో తేజోవతి, సెక్రటరీ క్రాంతి, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

డేంజర్.. యమ డేంజర్!

- హైవే, పట్టణంలో హడలెత్తిస్తున్న బైక్ రైడర్లు
- సైలెన్సర్‌లో మఫ్లర్ తీసేసి రైడింగ్
- చెవులు తూట్లు పడేలా దూకుడు డ్రైవింగ్
- జనం, మహిళలు, విద్యార్థినుల మీదకు వెళ్తూ ఓవరాక్షన్
- హైవేలలో మితిమీరిన వేగంతో రేసింగ్ పందేలు



బైక్‌పై విన్యాసాలు చేస్తున్న యూత్ (ఫైల్)

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీతోపాటు మండల కేంద్రాల్లో బైక్‌రైడర్ల ఆగడాలు శృతిమించుతున్నాయి. సైలెన్సర్‌లోని మఫ్లర్‌ను తొలగించి, అధిక శబ్దంతో జనం, మహిళలు, విద్యార్థులకు మీదకు దూసుకుపోతూ హడలెత్తిస్తున్నారు. ఇక హైవేలోని బైపాస్ రోడ్లలో బైక్ రైడింగ్ బెట్టింగ్‌లతో నువ్వా? నేనా? అనే లెవెల్లో రైడర్లు మితిమీరిన వేగంతో వెళ్తున్నారు.

ఎందరో ప్రమాదాల బారిన..

మితిమీరిన వేగంతో బైక్‌లను నడపడంతో ప్రమాదాలకు గురై పలువురు యువకులు, కళాశాల విద్యార్థులు ఎనిమిదిమంది వరకూ గత ఐదేళ్లలో మృత్యువాత పడ్డారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

కళాశాలలు వదిలే సమయంలో..

పలమనేరులోని కళాశాల నుంచి విద్యార్థినులు ఇళ్లకు వెళ్లే సమయంలో పదుల సంఖ్యలో బైక్ రైడర్లు వారి దృష్టిని ఆకర్షించేందుకు విన్యాసాలకు తెగబడుతున్నారు.

విద్యార్థినుల మీదకే వెళ్లినట్టు వెళ్లి పక్కకు తిప్పడం, ఆపై వెకిలిచేష్టలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇక కళాశాలల నుంచి గ్రామాలకు వెళ్లే కాలేజీ బస్సులు, ఇతర వాహనాలపై వెనుక వెళుతూ ఫీట్లు చేస్తున్నారు. ఇక రాత్రి పదిగంటలు దాటితే స్థానిక మెయిన్‌రోడ్డుపై వీరి ఆగడాలు అన్నీ ఇన్నీకావు.

మండల కేంద్రాల్లో మరీ ఎక్కువ

నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లె, వి.కోట మండల కేంద్రాల్లో ఎక్కువ శబ్దం చేసే బైక్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బైరెడ్డిపల్లె చెక్‌పోస్టు, పుంగనూరు రోడ్డు ప్రాంతంలో ఉదయం 9 నుంచి 11 దాకా సాయంత్రం 4 నుంచి రాత్రి 12దాకా వీరి ఆగడాలకు హద్దులేకుండా పోయింది. ఉదయం పూట నాలుగురోడ్ల సమీపంలోని గార్మెంట్స్‌కు వెళ్లే మహిళలు వందల సంఖ్యలో చెక్ పోస్టులో ఉంటారు. వారిని చూసి రైడర్లు మరీ రెచ్చిపోతున్నారు.

రాత్రిపూట బెట్టింగ్‌లు

ఇక బైక్ రైడింగ్ బెట్టింగులు సైతం ఇక్కడి హైవేలో సాగుతున్నాయి. కొందరు రైడర్లు అతిగా మద్యం సేవించి మరీ డ్రైవ్ చేస్తున్నట్టు సమాచారం. మరికొందరు బైక్‌లను కేవలం ఓ చక్రంపై నడపడం కూడా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా బెంగళూరు నుంచి పలమనేరు దాకా కర్ణాటకలోని బెంగళూరు, హోసకోటకు చెందిన పలువురు యువకులు టైమింగ్ ఛేజ్ పేరిట పందేలు నిర్వహిస్తున్నట్టు సమాచారం ఉంది. ఈ బెట్టింగులలో మొదటి బహుమతి రూ.లక్ష అట! ఇలా ఉండగా 2022లో మొత్తం 711 రోడ్డు ప్రమాదాలు జరగ్గా వీరిలో 366మంది మృతిచెందారు. వీరిలో 10మందికిపైగా వేగంగా బైక్‌ను నడిపిన యువకులే కావడం గమనార్హం! ఇక గాయపడిన 366మందిలో 60మంది కళాశాల విద్యార్థులు, యువకులే కావడం గమనించతగ్గ అంశం.

బాధ్యత వహించాలి



పట్టణంతో కాలేజీలు వదిలే సమయంలో కొందరు యువకులు బైక్‌లపై వేగంగా వెళ్తున్నారు. ఇక బైపాస్‌లో రేసింగ్‌లు జరుగుతూనే ఉన్నాయి. వేగంగా వెళ్లి పలువురు యువకులు మృతి చెందుతున్నా ఎవరూ భయపడడం లేదు. ఇష్టానుసారంగా రైడింగ్ చేస్తున్నారు. దీనిపై రవాణా, పోలీసు శాఖలే కాదు తల్లిదండ్రులు సైతం బాధ్యతగా తీసుకోవాలి.

–ముజ్జు, పలమనేరు

బైక్ రైడింగ్‌పై ప్రత్యేక దృష్టి



పలమనేరుతో పాటు మండల కేంద్రాల్లో బైక్ రైడింగ్‌లు, విన్యాసాలు, బెట్టింగులపై సమాచారం ఉంది. బైక్ రేసర్లనుని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశించాం. ముఖ్యంగా జనావాసాల్లో హంగామా చేసే రైడర్లపై ప్రత్యేక నిఘా పెట్టాం. వీరి ఆట కట్టిస్తాం.

–సుధాకర్‌రెడ్డి, డీఎస్పీ, పలమనేరు

ఘనంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ప్రమాణం



తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన, సీపీఐ నారాయణ

తిరుపతి కల్చరల్: తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులతో ప్రమాణం చేయించారు. ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక తిరుపతి నగర సంస్కృతి పరిరక్షణలో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు వ్యాపారాలతోనే సరిపెట్టకుండా సామాజిక సేవల్లోనూ ముందుండడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక భక్తితో పాటు సంప్రదాయాలు, సంస్కృతులకు ఆలవాలంగా నిలిచిన, గొప్ప చరిత్ర కలిగిన తిరుపతి నగర ప్రతిష్టను కాపాడుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా మోహన్‌కుమార్ రాజు, కార్యదర్శిగా కె.వాసుదేవ్, కోశాధికారిగా ఎస్.అయ్యప్ప, గురప్పశెట్టి, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వపు కార్యదర్శి పి.మధుసూదనరావు వార్షిక నివేదికను అందించారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ముత్తిశెట్టి రవి, మధు, శ్యామ్, చలమయ్య, జేవీ.క్రిష్ణయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దూరం.. సేవకు కాదు భారం

వలంటీర్లకు వందనం

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల వలంటీర్లపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన మాటలపై వలంటీర్ల లోకం భగ్గుమన్నా, రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తం చేసినా ఆయన తీరు మారకపోగా, మరింత ఆజ్యం పోసేలా విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. అలాగే, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సైతం వలంటీర్ల సేవలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి కలయిక ఏ ప్రయోజనాల కోసమో అందరికీ తెలిసిందే. వీరి వ్యాఖ్యలపై ప్రజలు సైతం మండిపడుతున్నా నిస్సిగ్గుగా ఇప్పటికీ వారిద్దరూ వలంటీర్లపై విషం చిమ్ముతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో వలంటీర్ల సేవలపై కథనం.

బైరెడ్డిపల్లె: వైఎస్సార్‌సీపీ అధికారంలో కొచ్చిన ప్రవేశ పెట్టిన వలంటీర్ల వ్యవస్థ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ప్రజల ముంగిటకే సేవలు, పథకాల ఫలాలు అందిస్తున్న వైనాన్ని జాతీయ చానళ్లు సైతం ప్రత్యేక కథనాలు ప్రచురించాయి. ప్రభుత్వం–ప్రజలకు నడుమ వలంటీర్లు వంతెనలా పనిచేస్తున్నారని ప్రజలు సైతం పొగడుతున్నా జనసేన, టీడీపీ అధినేతకు మాత్రం బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు. కరోనా సమయంలో కాదు; ఇప్పుడు కూడా వలంటీర్లు ఎనలేని సేవలు అందిస్తున్నారు. బైరెడ్డిపల్లెకు చెందిన వలంటీర్ సుబ్రమణ్యం తన పరిధిలోని సామాజిక పింఛనుదారులకు తెల్లవారకమునుపే పింఛన్ ఇవ్వడమే కాకుండా తనవంతు సేవలు అందిస్తున్నాడు. ఈ క్రమంలో 2021లో లక్ష్మమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో క్రిష్ణగిరి ఆసుపత్రిలో చేరింది. ఇది తెలుసుకున్న సుబ్రమణ్యం 110 కిలోమీటర్లు దూరం వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశాడు.



క్రిష్ణగిరి ఆస్పత్రిలో లక్ష్మమ్మకు నగదు అందజేస్తున్న వలంటీర్ సుబ్రమణ్యం

వలంటీర్ సేవలు అభినందనీయం



క్రిష్ణగిరి ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఆస్పత్రి ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడ్డా. ఆ సమయంలో సుబ్రమణ్యం సొంత ఖర్చులతో ఆసుపత్రికి వచ్చి పింఛన్ అందజేశాడు. అది వైద్య ఖర్చులకు ఉపయోగపడింది.

–లక్ష్మమ్మ, బైరెడ్డిపల్లె

కల్యాణం.. కమనీయం





శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, ప్రత్యేక అలంకరణతో తిమ్మరాయస్వామి

కుప్పం: పట్టణం సమీపంలో గుత్తార్లపల్లెలోని తిమ్మరాయస్వామి దేవాలయానికి కుంభాభిషేకం నిర్వహించి 40 రోజులు కావడంతో ఆదివారం మండల పూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి గణపతి హోమం, పంచామృతాభిషేకం అనంతరం ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. మంగళహారతి ఇచ్చారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. అలాగే స్వామి వారికి కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు దంపతులు సంప్రదాయ వస్త్రధారణతో హాజరయ్యారు. రాత్రి శ్రీనివాస భూదేవి విగ్రహాలను గ్రామ వీధుల్లో మంగళ వాయిద్యాల హోరు నడుమ ఊరేగించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు.



జననేతకు
జన్మదిన
శుభాకాంక్షలు
నిగర్వి, నిరాడంబరులు,
మా ఆత్మీయులు, శ్రేయోభిలాషి
అత్యంత ఆప్తులు , ప్రజల మనిషి
శ్రీ ఎం.సి.విజయానందరెడ్డి
రాష్ట్ర వైస్ ఛైర్మెన్, డైరెక్టర్,
APSRTC క్యాబినేట్ హోదా గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
వీరు ఇలాంటి జన్మదినోత్సవాలు
మరిన్ని జరుపుకోవాలని ఆ కలియుగ దైవం
శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్వ ఆశీస్సులు
మీ పై ఎల్లవేళలా ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు
పొందాలని కోరుకుంటూ...
With Best Compliments from
R.SACHIN PRAKASH
Managing Director.